నమస్తే తెలంగాణ
మంచిర్యాల
కుమ్రం భీం ఆసిఫాబాద్
5 | శుక్రవారం 18 ఏప్రిల్ 2025 | MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD

మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం

రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్పీ

విజేతలకు బహుమతులు అందజేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

దహెగాం, ఏప్రిల్ 17 : బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని పార్టీ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని గెర్రె గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నీ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విన్నర్ కన్నెపల్లి జట్టుకు, రన్నర్ గెర్రె జట్టుకు బహుమతులు, మెమెంటో అందజేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదు గ్రామాలకో మినీ స్టేడియం ఏర్పాటు చేస్తామన్నారు. నాయకులు షాకీర్, మల్లేశ్, నాగుల లక్ష్మి పాల్గొన్నారు.

కట్టెల పొయ్యితో నిరసన

బెల్లంపల్లి, ఏప్రిల్ 17 : వంట గ్యాస్ ధర తగ్గించాలని డిమాండ్ చేస్తూ ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో గురువారం బెల్లంపల్లిలోని కాంటా చౌరస్తా వద్ద కట్టెల పొయ్యితో నిరసన వ్యక్తం చేశారు. నాయకులు మాట్లాడుతూ బీజేపీ పదేళ్ల అధికారంలో ఉండి పేదలకు చేసింది శూన్యమని, ప్రచారం చేసేది వంద శాతమైతే.. అమలు చేసేది పది శాతం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కనక రాజు, మల్లయ్య, యాదగిరి, సునీత, లలిత, మాణిక్, వెంకటేశ్వర్, నారాయణ, శంకర్ పాల్గొన్నారు.

కాంటా చౌరస్తా వద్ద కట్టెలపొయ్యితో నిరసన తెలుపుతున్న నాయకులు

పల్లెల్లో ఆగిపోయిన పాలన

ప్రభుత్వ పట్టింపులేని తనంతో అస్తవ్యస్తంగా పంచాయతీలు

- పాలకవర్గాలు లేక నిధులివ్వని కేంద్రం
- ఏడాదిన్నరగా దమ్మిడీ విదిల్చని కాంగ్రెస్ సర్కారు
- మూలనపడిన ట్రాక్టర్లు, ట్యాంకర్లు
- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 82 ట్రాక్టర్లు నిరుపయోగం
- తాగునీటి సరఫరా భారం పూర్తిగా జీపీలపైనే..
- ఈజీఎస్ నిధులనే ట్రాక్టర్లకు వాడుకోవాలంటున్న రాష్ట్ర ప్రభుత్వం
- నిర్వహణ భారం మోయలేక తలలు పట్టుకుంటున్న కార్యదర్శులు

జైనథ్ గ్రామంలో నిరుపయోగంగా ట్రాక్టర్

కన్నెపల్లి మండలం మాడవెల్లిలో నిరుపయోగంగా ఉన్న ట్రాక్టర్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పని చేయని పల్లెప్రగతి ట్రాక్టర్ల వివరాలు..

ఆదిలాబాద్ జిల్లాలో..

మండలం	మొత్తం ట్రాక్టర్లు	పనిచేయనివి
ఆదిలాబాద్ రూరల్	34	4
ఉట్నూర్	37	4
బజార్‌హత్నూర్	28	13
జైనథ్	42	22
ఇచ్చోడ	34	2
సిరికొండ	19	1
బేల	37	1
భీంపూర్	26	2
నేరడిగొండ	32	2

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో..

ఆసిఫాబాద్ రూరల్	27	1
కెరిమెరి	31	10
లింగాపూర్	14	2
దహెగాం	24	4

మంచిర్యాల జిల్లాలో..

జైపూర్	20	1
కన్నెపల్లి	15	9
కాసిపేట	22	1
వేమనపల్లి	14	2
తాండూర్	15	1

బజార్‌హత్నూర్ మండలం బోస్ర గ్రామంలో టైర్ పగిలిపోయి మూలనపడిన చెత్త సేకరణ ట్రాలీ

మంచిర్యాల, ఏప్రిల్ 17(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : బీఆర్ఎస్ పాలనలో పదేళ్లు కళకళలాడిన గ్రామ పంచాయతీలు.. ప్రస్తుతం పట్టించుకునే నాథులు లేక అస్తవ్యస్తంగా మారాయి. పాలకవర్గాలు లేక పాలన పడకేయగా, ప్రత్యేకాధికారుల పర్యవేక్షణ కరువై సమస్యల్లో చిక్కుకొని కొట్టుమిట్టాడుతున్నాయి. కాంగ్రెస్ సర్కారు ఏడాదిన్నరగా నిధులివ్వకపోగా, నిర్వహణ భారం మోయలేక పంచాయతీ కార్యదర్శులు కన్నీళ్లు పెట్టుకోవాల్సిన పరిస్థితులు దాపురించాయి.

కేసీఆర్ సర్కారులో ఆదర్శం.. ప్రస్తుతం అధ్వానం

పల్లెలను పట్టణాలకు దీటుగా తీర్చిదిద్దేందుకు కేసీఆర్ సర్కారు 'పల్లె ప్రగతి' ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టింది. పల్లెలను ప్రగతి పథంలో నడిపించి ఆదర్శంగా తీర్చిదిద్దింది. పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, ప్రతి పంచాయతీకి చెత్త సేకరణ ట్రాక్టర్లు, మొక్కలకు నీరు పట్టేందుకు ట్యాంకర్లు సమకూర్చింది. పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యం ఇస్తూ సెగ్రిగేషన్ షెడ్లు నిర్మించింది. ప్రతి గ్రామంలో వైకుంఠధామాలను అందుబాటులోకి తెచ్చింది. కానీ, కాంగ్రెస్ గెలిచిన ఏడాదిన్నరలో పల్లెల పరిస్థితి పూర్తిగా తారుమారైపోయింది. పట్టించుకునే వారు లేక పల్లె ప్రకృతి వనాలు ఎండిపోతున్నాయి. నిధులు లేక పంచాయతీలకు సమకూర్చిన ట్రాక్టర్లు మూలన పడ్డాయి. నడుస్తున్న వాహనాలకు సైతం చాలా వరకు రిపేర్లు ఉన్నాయి. ఒక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే దాదాపు 82 ట్రాక్టర్లు మూలనపడి నిరుపయోగంగా మారాయి. ఇక రాష్ట్రవ్యాప్తంగా ఆ సంఖ్య వేలల్లో ఉండే అవకాశాలు ఉన్నాయి. నిధులు లేక ట్రాక్టర్ల నిర్వహణ కష్టమవుతుందని పంచాయతీ కార్యదర్శులు చెబుతున్నారు.

ఏడాదిన్నరగా నిధుల్లేవ్..

కేసీఆర్ సర్కారు పల్లెప్రగతి కార్యక్రమాన్ని 2019లో మొదలుపెట్టింది. అంతకుముందు పాత గోడలు, పాడుబడ్డ భవనాలు, అధ్వానపు రోడ్లతో అవస్థల్లో ఉన్న గ్రామాల దశాదిశా ఒక్కసారిగా మారిపోయింది. కేంద్ర ప్రభుత్వం ప్రతి నెలా 15వ ఆర్థిక సంఘం నిధులు ఎన్ని ఇస్తే, దానికి సమానంగా ప్రతి నెలా కేసీఆర్ సర్కారు మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చింది. దీంతో గ్రామాలకు నిధుల వరద పారింది. ఒక్కసారిగా పల్లెల రూపురేఖలు మారిపోయింది. 2024లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అప్పటి నుంచి గ్రామాలకు ఇప్పటి దాకా ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. పాలకవర్గాలు లేకపోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన ఆర్థికసంఘం నిధులు ఆగిపోయాయి. కేంద్ర నిధులు రాక, రాష్ట్ర ప్రభుత్వం పైసా ఇవ్వక గ్రామాల్లో అభివృద్ధి ఎక్కడికక్కడ నిలిచిపోయింది. గతంలో కేసీఆర్ సర్కారు చేసిన పనులను సైతం కొనసాగించే పరిస్థితి లేకుండా తయారైంది. పాలకవర్గాలు లేని సమయంలో ఆలానా.. పాలనా చూడాల్సిన రాష్ట్ర సర్కారు చేతులు ఎత్తేసింది. దీంతో గ్రామాలు సమస్యల సుడిగుండంలో చిక్కుకుపోతున్నాయి. పల్లె ప్రకృతి వనాలు, చెత్త సేకరణ ట్రాక్టర్లు, సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణ భారంగా మారింది.

ఈజీఎస్ నుంచి నిధులు వాడుకోండి..

గతంలో గ్రామపంచాయతీలకు కేంద్ర, రాష్ట్రాల నుంచి వచ్చే నిధుల్లో 20 శాతం శానిటేషన్‌కు, 5 శాతం గ్రీన్ మేనేజ్‌మెంట్‌కు, 2 శాతం నిధులు ఇతర ఖర్చులకు వాడుకునేవారు. కానీ ఇప్పుడు వీటికి ఎలాంటి ప్రత్యేక నిధులు రావడం లేదు. పారిశుధ్య పనులు చేయాలంటూ ఒత్తిడి తెస్తున్న సర్కారు.. ఫండ్స్ మాత్రం ఇవ్వడం లేదని పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు. ఉపాధి హామీ పథకం కింద మొక్కలు నాటి, వాటి నిర్వహణకు వచ్చే ఫండ్స్‌తో ట్రాక్టర్లు నడిపించాలని ఉన్నతాధికారులు చెబుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత సర్కారులో రోజూ ట్రాక్టర్లు తీశారని, ఇప్పుడు వారానికి ఒకసారైనా తీయాలని చెబుతున్నారని చెప్పుకొచ్చారు. ట్రాక్టర్ల మరమ్మతుల భారం తమపైనే వేస్తున్నారంటున్నారు. వచ్చిన జీతం పంచాయతీల్లో పెట్టుబడులు పెట్టడానికే పోతుందంటున్నారు. స్ట్రీట్ లైట్లు మార్చడానికి సైతం మా జేబుల్లో నుంచే ఖర్చు పెడుతున్నామంటున్నారు. వేసవి తీవ్రత పెరిగిన నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి సమస్యలు ఎక్కువయ్యాయి. అంతకుముందు గ్రామాల్లో ఉన్న మల్టీ పర్పస్ వర్కర్లను కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ ఉద్యోగులుగా చూపిస్తున్నారు. కేంద్రం నుంచి వచ్చే జీతాలనే మల్టీ పర్పస్ వర్కర్లకు ఇస్తున్నారు. దీంతో మిషన్ భగీరథ అధికారులు తాగునీటి సమస్యలకు పంచాయతీలనే బాధ్యులను చేస్తున్నారు. ఎక్కడ పైప్‌లైన్ లీకేజీ జరిగినా, ఎక్కడ బోర్ పనిచేయకపోయినా ఆ పనులు సైతం మాకే చెబుతున్నారంటూ పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు. బోర్లు బాగు చేయించడానికి చందాలు సేకరించాల్సిన దుస్థితి నేడు పల్లెలో ఉందంటున్నారు. నిధులు లేకుండా ట్రాక్టర్లు నడపమంటే, డబ్బులు లేకుండా పల్లె ప్రకృతి వనాలు, సెగ్రిగేషన్ షెడ్లు నడపమంటే ఎక్కడికి పోవాలో అర్థం కావడం లేదంటున్నారు. ఇప్పటికైనా స్పందించి గ్రామాలకు నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు.

నిలదీతల నడుమ స్థలాల కేటాయింపు

- ఆర్ఆర్‌అండ్ కాలనీలో పత్రాలు పంపిణీ చేస్తుండగా ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు చేదు అనుభవం
- అర్హులకు అన్యాయం చేశారంటూ దుబ్బ గూడెం వాసుల ఆగ్రహం
- పోలీస్ బందోబస్తు నడుమ 299 మందికి పత్రాలు
- ప్రొటోకాల్‌పై ఎమ్మెల్యేను నిలదీసిన సహకార చైర్‌పర్సన్ నీలా

ఎమ్మెల్యేను నిలదీస్తున్న సహకార చైర్మన్ నీలా

మహిళలను అడ్డుకుంటున్న పోలీసులు

కాసిపేట, ఏప్రిల్ 17 : కళ్యాణిఖని ఓపెన్‌కాస్ట్ భూ నిర్వాసిత గ్రామమైన దుబ్బగూడెం వాసులకు ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో నిర్వహించిన స్థలాల కేటాయింపు కార్యక్రమం నిలదీతలు.. ఉద్రిక్తతల నడుమ సాగింది. దుబ్బగూడెం ఓపెన్‌కాస్ట్ భూ నిర్వాసితులకు పెద్దనపల్లి గ్రామ పంచాయతీలోని బెల్లంపల్లి, కాసిపేట నూతన బైపాస్ రోడ్డులో స్థలాన్ని కేటాయించారు. ఈ మేరకు గురువారం ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్థలాల పత్రాల పంపిణీని ప్రారంభించారు. ఇంతలోనే భూ నిర్వాసితులు దూసుకొచ్చారు. 'అర్హులకు స్థలాలు కేటాయించకుండా.. అనర్హులకు ఎలా ఇస్తారంటూ.. ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో వెంటనే అప్రమత్తమై పోలీసులు వారిని నియంత్రించి బయటకు తీసుకెళ్లే ప్రయత్నం చేసినా వెనక్కి తగ్గలేదు. తమకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేను వేడుకున్నారు. ఇందుకు ఆయన స్పందిస్తూ.. సర్వే చేసి అర్హులకు న్యాయం చేస్తామన్నారు. కాగా, పోలీసుల బందోబస్తు నడుమ మొత్తం 299 మందికి స్థలాల కేటాయింపు పత్రాలు అందించారు.

అనర్హులకు స్థలాలిచ్చారు..

స్థలాల పంపిణీలో అర్హులకు అన్యాయం జరిగిందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. తాతల కాలం నుంచి ఇదే గ్రామంలో ఉన్నామని, ఇండ్లు కూలిపోయే పరిస్థితి ఉండడంతో ఇతర చోట తలదాచుకున్నామన్నారు. దీంతో ఇక్కడ లేరని తమను తొలగించారన్నారు. కొంత మంది స్థానికంగా ఉన్నా స్థలాలు ఇవ్వలేదన్నారు. పూర్తిగా అర్హులైన తమకు స్థలాలు కేటాయించలేదని మండిపడ్డారు. కొందరు పరిహాసం కోసమే ఉండడానికి వీలు లేనివిధంగా ఇండ్లు కట్టుకున్నారని, వారికి కూడా స్థలాలు కేటాయించారని, గ్రామ కమిటీ కూడా కొంత మందితో కుమ్మక్కై తమకు అన్యాయం చేశారని మండిపడ్డారు. పూర్తిస్థాయిలో రీ సర్వే చేసి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. లేదంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఎమ్మెల్యేను నిలదీసిన సహకార చైర్‌పర్సన్ నీలా

'అధికారిక కార్యక్రమంలో స్టేజీపై పలువురు కాంగ్రెస్ నాయకులను కూర్చోబెట్టారు.. ప్రొటోకాల్ ఉన్న తనను మాత్రం పట్టించుకోరా..' అంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన ధర్మారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్‌పర్సన్ నీలా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌ను నిలదీశారు. గిరిజనురాలైన తనను అవమానిస్తారా అంటూ అసహనం వ్యక్తం చేశారు. ఏ పదవి లేని నాయకులను అధికారిక కార్యక్రమంలో స్టేజీపై కూర్చోబెట్టుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ఎమ్మెల్యే సమాధానం చెప్పకపోవడంతో ఆమె మరింత అసహనం వ్యక్తం చేశారు. ఈ విషయమై ఎమ్మెల్యే ఏమి మాట్లాడకుండానే వెళ్లిపోయారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో హరికృష్ణ, మందమర్రి ఏరియా జీఎం దేవేందర్, ఏసీపీ రవి కుమార్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

నమ్మి ఓటేస్తే ముంచిండ్రు

- ప్రజలంతా కేసీఆర్ పాలనే కోరుకుంటున్నరు
- బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య
- బీఆర్ఎస్ రజతోత్సవ సభ పోస్టర్ల విడుదల

బెల్లంపల్లి, ఏప్రిల్ 17 : కాంగ్రెస్ హామీలను నమ్మి ఓటేసిన ప్రజలను ముంచేశారని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆరోపించారు. గురువారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రజతోత్సవ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని విమర్శించారు. ప్రజలంతా బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని, కేసీఆర్‌ను తిరిగి గెలిపించుకోవాలనే దృఢనిశ్చయంతో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, బీఆర్ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నూనెటి సత్యనారాయణ, యూత్ అధ్యక్షుడు సబ్బని అరుణ్, నాయకులు తాళ్లపల్లి మల్లయ్య, రెవెల్లి విజయ్‌కుమార్, అలీ, మద్దెల గోపీ, లింగంపల్లి రాములు, ఎరుకల సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

కన్నెపల్లి, ఏప్రిల్ 17 : బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను నాయకులు, కార్యకర్తలు, ప్రజలు విజయవంతం చేయాలని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పిలుపునిచ్చారు. గురువారం కన్నెపల్లి మండల కేంద్రంలో రజతోత్సవ సభ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కౌటారపు సత్యనారాయణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నిరంజన్ గుప్తా, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఆకుతోట రాజయ్య, మాజీ ఎంపీపీ శంకర్, గణేశ్, అశోక్, సాగర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ప్రచారం

మందమర్రి, ఏప్రిల్ 17 : మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో బీఆర్ఎస్ రజతోత్సవ సభపై జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. పాతబస్టాండ్, ప్రాణహిత కాలనీ, ఎనిమిదో వార్డు, మూడో జోన్ ఏరియాల్లో వాల్ రైటింగ్ చేస్తూ.. వాల్ పోస్టర్లను అంటించారు. బీఆర్ఎస్ నాయకులు మద్ది శంకర్, కనకం రవీందర్, పూసాల ఓదెలు, పల్లె నర్సింగ్, సేపూరి లక్ష్మణ్, శేఖర్, మహిళా నాయకులు సుజాత, సైరా బాను, రోజా తదితరులు పాల్గొన్నారు.

సభపై సమావేశం

సిర్పూర్(యూ), ఏప్రిల్ 17 : బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు తొడసం ధర్మారావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, సభ విజయవంతంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, వీటీడీఏ సంఘాల మండల అధ్యక్షుడు కుంర భీంరావు, నాయకులు అర్క నాగోరావు, అర్జు తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్(యూ) మండల కేంద్రంలో మాట్లాడుతున్న ధర్మారావు

చింతలమానేపల్లి : గూడెం, కోయపెల్లి గ్రామాల్లో గోడప్రతులు విడుదల చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గోడ ప్రతుల విడుదల

చింతలమానేపల్లి, ఏప్రిల్ 17 : గూడెం, కోయపెల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కుకడ్కర్ భాస్కర్, సోయం తిరుపతి ఆధ్వర్యంలో గోడ ప్రతులను విడుదల చేశారు. నాయకులు చల్లూర్కర్ కుమార్, సంతోష్, రాములు, కార్యకర్తలు ఉన్నారు.

బెల్లంపల్లి : సభ పోస్టర్‌ను విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, బీఆర్ఎస్ నాయకులు

మందమర్రిమున్సిపాలిటీ 8వ వార్డులో పోస్టర్లు వేస్తున్న బీఆర్ఎస్ నాయకులు